- నేటి నుంచి ఏటీఎం చార్జీల పెంపు
- మహిళా ప్రజాప్రతినిధుల్లోనూ నేరచరితులు!
- పీవోకే స్వాధీనమే పరిష్కారం: బ్రిటిష్ ఎంపీ
- దివ్యాంగుల కోసం ఈ కేవైసీలో మార్పులు
- మేలో సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రతలు

-లోపలి పేజీల్లో...



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



గురువారం THURSDAY 1.5.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 306 ‖ వెల (Price) రూ.6.50 | మేడే

గురువారం, సూర్యోదయం: 5-50, సూర్యాస్తమయం: 6-36. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: చవితి పగలు 11-24 వరకు. నక్షత్రం: మృగశిర పగలు 2-20 వరకు. వర్జ్యం: రాత్రి 10-16 నుంచి రాత్రి 11-47 వరకు. రాహుకాలం: పగలు 1-48 నుంచి పగలు 3-24 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-05 నుంచి ఉదయం 10-56 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-11 నుంచి సాయంత్రం 4-02 వరకు. అమృతకాలం: ఉదయం 6-15 నుంచి ఉదయం 7-43 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# కులగణన చెల్లదు



## కేంద్ర మంత్రి వైష్ణవ్ ప్రకటన.. రేవంత్ సర్కార్ సర్వే బుట్టదాఖలే

- లోపాలపై ఆదినుంచీ మొత్తుకున్నా పట్టించుకోని రేవంత్‌రెడ్డి సర్కారు
- రూ.160 కోట్ల ప్రజాధనం వృథా.. బీసీలకు 42% రిజర్వేషన్ ఉత్తముచ్చటే!
- పూర్తిగా రాజకీయ కోణంలో కులగణన చేపట్టిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం
- గణాంకాల సేకరణ చట్టం 2008 ప్రకారం రాష్ట్రాలకు పరిమిత అధికారం
- రేవంత్ సర్కారు మాత్రం ఇంటింటి సర్వే పేరుతో జనగణన చేపట్టిన వైనం
- కులగణన అంశంలో అన్ని నిబంధనలకు పాతరేసిన కాంగ్రెస్ సర్కారు



*రేవంత్‌రెడ్డి సర్కారు ఎంతో గొప్పగా చెప్పుకుంటున్న కులగణన సర్వే బుట్టదాఖలు కాబోతున్నదా? కాంగ్రెస్ ప్రభుత్వం గత నవంబర్‌లో నిర్వహించిన ఇంటింటి సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులగణన) ద్వారా వెల్లడించిన గణాంకాలు చెల్లుబాటు కాలేని పరిస్థితి రాబోతున్నదా? వెరసి, రేవంత్ సర్కారు అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఏకగ్రీవ ఆమోదం పొందిన బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లు ప్రహసనంగానే మిగిలిపోయే ప్రమాదం ఉన్నదా? కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఇలాంటి పరిస్థితే ఉత్పన్నం కాబోతున్నది.*

హైదరాబాద్, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ): త్వరలో దేశవ్యాప్తంగా చేపట్టబోయే జనాభాగణనలోనే కులగణనను కూడా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం (రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ) నిర్ణయించిన నేపథ్యంలో తెలంగాణలో ఇటీవల నిర్వహించిన కులగణన బుట్టదాఖలయ్యే పరిస్థితి నెలకొన్నది. రాష్ట్రాలు నిర్వహించిన, నిర్వహిస్తున్న కులగణన సర్వేలకు పారదర్శకత లేదని కేంద్ర మంత్రి అశ్వినీవైష్ణవ్ స్పష్టం చేయడమే ఇందుకు కారణం. కులగణన అంశం పూర్తిగా కేంద్రం పరిధిలోనిదేనని, వివిధ రాష్ట్రాల్లో కులగణన సర్వేలను రాజకీయ కారణాలతోనే చేపట్టారని అశ్వినీ వైష్ణవ్ పేర్కొనడం గమనార్హం. దీంతో తెలంగాణలో రేవంత్ సర్కారు నిర్వహించిన సర్వే బుట్టదాఖలు కానున్నది. కాంగ్రెస్ పార్టీది, ప్రభుత్వానిది కేవలం ఓట్ల రాజకీయం తప్ప మరేమీ కాదని తేటతెల్లమైంది. వెరసి సర్వే కోసం వెచ్చించిన రూ.160 కోట్లు నిరుపయోగంగా మారాయి. వాస్తవానికి 'జనాభాగణన', 'సర్వే' అనేవి రెండూ వేర్వేరు › 2వ పేజీలో

### రిజర్వేషన్లు అంతే సంగతి!

*అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో నిర్వహించిన సభలో బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించింది. స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో బీసీలకు కల్పిస్తున్న రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తరువాత అడ్డదిడ్డంగా కులగణనను నిర్వహించి, అసంబద్ధమైన గణాంకాలనే ప్రామాణికంగా తీసుకుని బీసీలకు ఆయా రంగాల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టింది. ఇదిలాఉంటే తాజాగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కాంగ్రెస్ సర్కారు కల్పించిన 42% రిజర్వేషన్ అమలు కూడా ఇక అటకెక్కినట్టే!*

## జన గణనతోపాటే కేంద్రం కులగణన

- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం.. కులగణనకు కాంగ్రెస్ బద్ధ వ్యతిరేకి.. › 7
- దానిని వాడుకుంది అంతే.. కాంగ్రెస్ రాష్ట్రాల్లో జరిగింది కులగణన కాదు సర్వే

మేం పారదర్శకంగా నిర్వహిస్తాం: వైష్ణవ్

# మళ్లీ పాపపు కూతలు

## టెన్త్ ఫలితాలు, బసవేశ్వర జయంతిలో సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ విమర్శలు



- ఫాంహౌస్‌లోనే కేసీఆర్ చరిత్ర సమాధి అవుతుందంటూ ప్రేలాపన
- విచక్షణ కోల్పోతున్న ముఖ్యమంత్రి
- సీఎం తీరుపై సర్వత్రా విమర్శలు
- బసవేశ్వర జయంతి సాక్షిగా బసవన్నను అవమానించిన సీఎం

హైదరాబాద్, ఏప్రిల్ 30(నమస్తే తెలంగాణ): ధార్మిక కార్యక్రమం అనే సోయి లేదు. విద్యార్థుల కార్యక్రమమనే విచక్షణ లేదు. పిల్లల కార్యక్రమనే పట్టింపు లేదు. వేదిక ఏదైనా, కార్యక్రమం మరేదైనా సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ విమర్శలనే పరమావధిగా చేసుకుంటున్నారు. ఇది తాజాగా మరోసారి నిరూపితమైంది. బుధవారం రవీంద్రభారతిలో పదో తరగతి ఫలితాల కార్యక్రమంతో పాటు బసవేశ్వరుని జయంతి వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ రెండు అంశాలతో రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదు. అయినప్పటికీ సందు దొరికితే చాలు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై నోరుపారేసుకునే ఆయన మరోసారి తన నోటికి › 3వ పేజీలో

## రేవంత్‌రెడ్డికి నిలువెల్లా విషం

- కేసీఆర్‌పై పిచ్చి ప్రేలాపనలు.. విద్యార్థుల ముందే సీఎం రోత మాటలు
- కేసీఆర్ కిట్, దళితబంధు, వృద్ధాప్య పింఛన్లు ఆగలేదా?: హరీశ్‌రావు
- బీఆర్ఎస్ సభ సక్సెస్‌తో సీఎం మైండ్ బ్లాక్ అయ్యింది: ప్రశాంత్‌రెడ్డి
- మహామహులే మట్టి కరిచారు.. రేవంత్ ఎంత?: దాసోజు శ్రవణ్ › 3

## 24-36 గంటల్లో భారత్ సైనిక చర్య!

- సమాచారం ఉన్నదన్న పాకిస్థాన్.. దాడి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక
- యుద్ధం అవకాశాలు క్షణం క్షణం పెరుగుతున్నాయన్న పాక్ రక్షణ మంత్రి

› 7

# తెలుగులో రాస్తే మార్కులు రావా?

- తెలుగులో పరీక్ష రాసినవారు ఎంత మంది ఎంపికయ్యారు?
- మూల్యాంకనం చేసినవారికి సమాధాన పత్రాలు ఇచ్చారా?
- మూల్యాంకనానికి, మార్కుల కేటాయింపునకు ఏదీ ప్రాతిపదిక
- గ్రూప్-1 తుది ఫలితాలపై టీజీపీఎస్సీని ప్రశ్నించిన హైకోర్టు
- అన్ని వివరాలివ్వాలని ఆదేశం.. నేడూ కొనసాగనున్న విచారణ

హైదరాబాద్, ఏప్రిల్ 30, (నమస్తే తెలంగాణ): గ్రూప్-1 మెయిన్ పరీక్ష ముల్యాంకనం చేసిన వారిలో తెలుగు భాషపై పట్టున్న వాళ్లు ఉన్నారా? తెలుగులో గ్రూప్-1 పరీక్షలు రాసిన అభ్యర్థుల్లో ఎంతమంది ఎంపికయ్యారు? వారి సంఖ్య ఎందుకు తగ్గింది? తెలుగులో రాస్తే మార్కులు రావా? వారి మార్కులు ఎందుకు తగ్గాయి? అసలు మెయిన్ పరీక్షల మూల్యాంకనానికి ప్రాతిపదిక ఏంటి? మూల్యాంకనం చేసే వాళ్లకు అభ్యర్థులు రాసిన పరీక్ష పత్రాలతోపాటు జవాబు పత్రాలు ఇచ్చారా? ఇవ్వకపోతే మూల్యాంకనం ఎలా చేస్తారు? దానికి ఒక శాస్త్రీయత ఉంటుందా? అన్ని పిటీషన్లలోను ఇదే ప్రధాన ఆరోపణ, ఇదే అభ్యర్థుల ప్రధాన ఆందోళన. దీనికి కారణాలు ఏమిటి? అని ప్రశ్నిస్తూ.. హైకోర్టు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ)ని ఉక్కిరిబిక్కిరి చేసింది. ఈ ప్రశ్నలకు సంబంధించిన వివరాలన్నింటినీ గురువారం జరిగే విచారణలో అందజేయాలని ఆదేశించింది. గ్రూప్-1 మెయిన్ పరీక్ష నిర్వహణ, మూల్యాంకనాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు విచారణ జరిపారు. గ్రూప్-1 మెయిన్ పరీక్ష పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ దాఖలైన వ్యాజ్యాల్లో న్యాయమూర్తి ఇప్పటికే గ్రూప్-1 పోస్టుల భర్తీ ప్రక్రియ నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులను జారీచేశారు. ఈ ఉత్తర్వులను రద్దు చేయాలంటూ టీజీపీఎస్సీ దాఖలు చేసిన › 2వ పేజీలో



# ఐపీఎస్‌లకు ఎదురుదెబ్బ!

- భూదాన్ కేసులో అప్పీళ్లు డిస్మిస్
- సింగిల్ జడ్జి ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోం
- భూవివాదంపై తేల్చి చెప్పిన హైకోర్టు

హైదరాబాద్, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ): భూదాన్ భూములను ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇతరులు కొనుగోలు చేశారనే కేసులో సింగిల్ జడ్జి జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేసేందుకు హైకోర్టు డివిజన్ బెంచ్ నిరాకరించింది. ఐపీఎస్ అధికారులతోపాటు ఓ వ్యాపారవేత్త దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేసింది. ఈ వ్యవహారాన్ని సింగిల్ జడ్జి వద్దనే తేల్చుకోవాలని, వెకేట్ పిటిషన్ అక్కడే దాఖలు చేసుకోవాలని సూచించింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలోని 181, 182, 194, 195 సర్వే నంబర్లలోని భూములను నిషేధిత జాబితాలో చేర్చాలని సింగిల్ జడ్జి ఏప్రిల్ 24న మధ్యంతర ఉత్తర్వులను జారీ చేశారు. ఆ భూములను విక్రయించడం, బదిలీ చేయడం సహా ఎలాంటి మార్పులు చేయవద్దని › 2వ పేజీలో



## ఇసుక దోపిడీలో ఇదో రకం!

- ఇసుక బజార్లకు పోకుండా దారి మళ్లింపు
- అధికారులు, రవాణాదారులు కుమ్మక్కు
- టీజీఎండీసీ వేదికగా ఖజానాకు గండి › 10



## పదిలోనూ బాలికలే టాప్

- బాలికలు 94.26 శాతం, బాలురు 91.32% ఉత్తీర్ణత › 11
- మొత్తంగా 92.78% పాస్.. గతేడాది కంటే పెరిగిన ఉత్తీర్ణత
- ఫలితాల్లో సీఎం సొంత జిల్లా లాస్ట్

రేపు 'దోస్త్' నోటిఫికేషన్ విడుదల › 12

# సూపర్ క్యాబినెట్ సమావేశం


**పుల్వామా ఘటన తర్వాత ఇదే తొలిసారి**

- ప్రధాని నరేంద్ర మోదీ వరుస సమావేశాలు
- ఆర్థిక, భద్రతా వ్యవహారాల కమిటీలతోనూ భేటీ
- పహల్గాం ఉగ్రదాడి అనంతర చర్యలపై చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్, భారత్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న క్రమంలో బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ కేంద్రమంత్రులతో వరుస సమావేశాలు నిర్వహించారు. తొలుత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీతో(సీసీఏ) సమావేశమైన ప్రధాని.. అనంతరం రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీతో(సీసీపీఏ) భేటీ అయ్యారు. ప్రధానితోపాటు హోంమంత్రి, రక్షణమంత్రి, ఆర్థిక మంత్రి, విదేశాంగ మంత్రి సభ్యులుగా ఉండే భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ.. పహల్గాం ఘటన తర్వాత సమావేశం కావడం ఇది రెండోసారి. అయితే రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. దీనినే సూపర్ క్యాబినెట్ అని కూడా పిలుస్తారు. 2019లో పుల్వామా ఉగ్రదాడి తర్వాత › 7వ పేజీలో

# టెండర్లు పంచుకున్న మంత్రులు?

- పారిశ్రామిక పార్కుల్లో అధికార పార్టీ నేతల పనుల పందేరం
- ఇద్దరు అమాత్యులతోపాటు పోటీలో పలువురు ఎమ్మెల్యేలు
- ఖద్దరు కయ్యాన్ని చూసి టెండర్ల నుంచి తప్పుకున్న కాంట్రాక్టర్లు
- తక్కువ కోట్ చేసిన వారిని కాదని.. నేతల అనుచరులకే ప్రాధాన్యం



హైదరాబాద్, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ): ఏదైనా ఒక కాంట్రాక్టు పనికి టెండర్లు పిలిస్తే ఆయా పనుల్లో అనుభవం ఉన్న కాంట్రాక్టర్లు పోటీ పడి.. ఇతరుల కంటే తక్కువ కోట్ చేసి పనులు దక్కించుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేస్తారు. కానీ పారిశ్రామిక పార్కుల అభివృద్ధి పనుల్లో మాత్రం ఓ విచిత్రమైన పోటీ నెలకొన్నది. తాము చెప్పిన కంపెనీలకే పనులు దక్కాలంటూ మంత్రులు మొదలు పలువురు ఎమ్మెల్యేలు పనుల పందేరానికి కాలు దువ్వడంతో కాంట్రాక్టు వృత్తిలో ఉన్న కంపెనీలే తట్టుకోలేక పక్కకు › 2వ పేజీలో





